అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 06 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

- సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం - రాష్ట్ర ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర , సభ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం ,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సూపర్ సెక్స్ హామీలను సూపర్ హిట్ చేశామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని గత ఐదేళ్లు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని దీని ఫలితంగా ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించినట్లు మంత్రి తెలిపారు. అనంతపురంలో ఈనెల 10న నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం రాష్ట్రస్థాయి సభ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలానార్థం మంత్రి జిల్లా పర్యటనకు విచ్చేశారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ విశ్రాంతిభవనంలో అలాగే జిఎంఆర్ ఇంద్రప్రస్థ మైదానంలో జరిగే ముఖ్యమంత్రి సభ వద్ద మీడియా ప్రతినిధులతో వేరువేరుగా పలు విషయాలను మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ రాష్ట్రాన్నిఅన్నివిధాలఅభివృద్ధి పథంలో తీసుకెళ్ళేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా హామీ మేరకు జూలై నుండేరూ.4000 పెన్షన్ అందించామని, దివ్యాంగులకు రూ. 6000 , పూర్తిగా అనారోగ్యాల కారణంగా కదలని స్థితిలో ఉన్న వారిని అర్హులుగా గుర్తించి వారికి రూ. 15000 చొప్పునపెన్షన్ అందిస్తున్నామని అలాగే దీపం పథకంతో సుమారు 2 కోట్ల మందికి ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుతున్నదని తల్లికి వందనంతో ప్రతి బిడ్డకి ఆర్థిక సాయం , అన్నదాత సుఖీభవ పథకంతో 67 లక్షల మంది రైతులకు మిగతా 2 లో...

ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు వస్తాయా లేదా..?

- కూటమి నేతలు బిజెపి పెద్దలను కలిసినా లాభం లేదా - ఎన్‌డిఎలో టిడిపి కూడా భాగస్వామిగా ఉందికదా..

- ఈ నెల 10న అనంతపురంలో జరిగే బహిరంగ సభలో ఆర్డిటి విషయంలో స్పష్టత రానుందా

అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌టిఎ ప్రభుత్వానికి తెలుగు దేశం పార్టీ మద్దతు ఉందా లేదా అన్నది అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో కీలకంగా ఉన్న తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోంది. బిజెపికి, తెలుగుదేశం పార్టీకి కొండంత అండగా నిలబడుతోంది ఈ నేపథ్యంలో కరువులకు నిలయమై అత్యంత వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపుబడిన అనంతపురం జిల్లాలో దశాబ్దాల కాలం నుంచి ఎన్నో సేవలు అందిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు ఇచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తున్నా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎందుకు మిన్నకుండి పోయింది..? నెల రోజుల క్రితం ఢిల్లీకి వెళ్లి ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపిలు కేంద్రాన్ని మొరపెట్టుకున్నా.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసినా ఇంతవరకు అతీగతి కనిపించడం లేదు. వారం రోజుల్లోపు తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారని ఆగస్టు మొదటి వారంలో ఢిల్లీకి వెళ్లిన ఎమ్మెల్యేలు, ఎంపిలు చెబుతూ వచ్చారు. ఇంత వరకు ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు ఇచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు వస్తాయా లేదా రాబోయే కాలంలో ఆర్డిటి తన కార్యకలాపాలను శ్రీలంక, తదితర దేశాలకు తరలి పోవాల్సిందేనా అని జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా అనంతపురం నగరంలో రాష్ట్ర స్థాయి బహిరంగ సభను లక్షలాది మందితో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. టిడిపి, జనసేన, బిజెపి నేతలు గత వారం రోజులుగా అనంతపురంలోనే తిష్ట వేసి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారాలోకేష్ లాంటి అతిరథ మహారథులు ఈ బహిరంగ సభలో ముఖ్య అ తిథులుగా పాల్గొననున్నారు. అన్ని రాజకీయ పార్టీల నుంచి ముఖ్య ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సభలో సూపర్‌సిక్స్ హామీలకు సంబంధించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశామని ప్రజలకు చాటి చెప్పేందుకు కూటమి ప్రభుత్వం అనంతపురం బహిరంగ సభ వేదిక ద్వారా ప్రజలకు వివరించబోతోంది. ఈ నేపథ్యంలో నాలుగైదు దశాబ్దాల కాలం నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్(ఆర్డిటి) ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు చేసిందని, మిగతా 2 లో...



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కలిసి ఆర్డిటి విషయంలో వినతిపత్రం సమర్పిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు

అమ్మవారి ఆగ్రహానికి నలుగురు బలి

- దొంగలించిన హుండీ సొమ్ము తిరిగి అమ్మవారికి - అనారోగ్యంతో కుటుంబసభ్యులు



శ్రీ ముసలమ్మ తల్లి అమ్మవారు, హుండీని లెక్కపెడుతున్న గ్రామస్తులు, హుండీలో దుండగులు రాసిన లేఖ

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎంతో ప్రతిభగల అమ్మవారు శ్రీ ముసలమ్మతల్లి దేవాలయం గ్రామ సమీపంలో ఉన్నది. బుక్కరాయసముద్రంతోపాటు అనంతపురం ఇతర జిల్లాల నుండి అధికసంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటూఉంటారు. ముఖ్యంగ చెప్పాలంటేనే బుక్కరాయసముద్రం గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉన్నారంటే అది ఒక ముసలమ్మతల్లి అనుగ్రహమేనని చెప్పవచ్చు,గ్రామ సమీపంలో ఉన్న చెరువు కట్ట అను నిత్యం తెగిపోతాఉంటే ప్రజలు ఇబ్బందు పడుతున్నారని గ్రామానికి చెందిన తిరుమలరెడ్డి కుటుంబీలైన శ్రీ ముసలమ్మ తల్లి చెరువుకట్టకు బలిహారం కావడంతో చెరువుకట్ట తెగిపోకుండ నిలబడినాదని చరిత్ర చెప్పుతుంది.భక్తుల కోరిన కోర్కెలు తీర్చు శ్రీ ముసలమ్మ తల్లి దేవాలయంలో 22.7.2025న కొందరు గుర్తు తెలియని దుండగులు సీసీకెమరాలను ధ్వంసంచేసి గుడిలోకి చొరబడి గుడిలోఉన్న హుండీని గొంగలించారు.ఈ విషయంపై ఆలయధర్మకర్త సుశీలమ్మ పోలీస్టేషన్‌ల్లో ఫిర్యాదుచేయగా పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేసున్నారు. శుక్రవారం హుడిని దొంగలించిన దుండగులు తిరిగి అమ్మవారి ఆలయ ప్రాంగనంలో పడేసి పోయారు.వాటిని గమనించిన ఆలయకమిటీ ధర్మకర్త సుశీలమ్మ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులసమక్షంలో హుండీని తెరవగా అందులో ఒక లేఖను రాసి పెట్టారు ఆ లేఖలో అమ్మవారిహుండీని నలుగురంచోరిచేశామని చోరిచేసినప్పటి నుండి తమఇండ్లలో పిల్లలఅనారోగ్యంతో బాదపడుతున్నారు.తెలియక అమ్మవారిసొమ్ము దొంగలించామని అందులో కొంతవాడుకున్నామని రాసి సంచిలో పెట్టి వెల్లిపోయారు.అనంతరం పోలీసుల సమక్షంలో హుండీని లెక్కించగా అందులో 1,86,486 రూపాయలు ఉన్నట్లు తెలిపారు.పోలీసులు సీసీకెమరాలను పరిశీలిస్తున్నారు.

సబ్ రిజిస్టర్ రమణరావు సస్పెన్షన్

అనంతపురం

న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న జాయింట్ వన్ సబ్ రిజిస్టర్ రమణరావు ను సస్పెన్షన్ చేస్తూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి విజయలక్ష్మి బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. సబ్ రిజిస్టర్ రమణరావు ఇటీవల డబల్ రిజిస్టర్లు చేయడంతో ఫిర్యాదులు వచ్చాయి. దీనిపైన విచారణ చేసి సస్పెన్షన్ చేయడం జరిగిందన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులు

- డాక్టర్ రాధాకృష్ణన్ జీవితం స్ఫూర్తిదాయకం - జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ - 71 మంది ఉపాధ్యాయులకు ప్రతిభ పురస్కారాలు ప్రధానం

గురుపూజోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న జెసి అభిషేక్ కుమార్, ఉత్తమ ప్రధానోపాధ్యాయులు కె విశ్వనాథ్ ప్రశంస పత్రం, మెమెంటో , టెంకాయ, దుశ్యాలవ తో సత్కరిస్తున్న జెసి, డీఈవో, సమగ్ర శిక్ష ఎపిసి తదితరులు దృశ్యం

కొత్తచెరువు సెప్టెంబర్ 05 ప్రభాతవార్త

ప్రతి ఉపాధ్యాయుడు సమాజానికి ఒక మార్గదర్శకుడని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి రూరల్ పరిధిలో జగరాజుపల్లి మంగళకర ఎడ్యుకేషనల్ సొసైటీ నందు స్వర్గీయ డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవం, 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శప్రాయుడని , ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి విద్యార్థి విద్యలో నిత్యాన్వేషణలో ఉండి ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేయాలని అన్నారు. జ్ఞానాన్ని సంపాదించడానికి ఎన్నో మార్గాలు ఉన్నా ఉపాధ్యాయుడు లేకుండా జ్ఞానాన్ని సంపాదించడం ఉండదని అన్నారు. విద్యార్థులు ప్రతిక్షణం ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని చెప్పారు. ఉపాధ్యాయులు ప్రతిక్షణం కూడా విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ వారికి మంచి దారిని చూపడం జరుగుతుందని అన్నారు. తన తండ్రి కూడా ఒక ఉపాధ్యాయుడిని ఆయన ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయుని వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అన్నారు. కార్యక్రమంలో గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప ,సర్వ శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవరాజు ఏపీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ సద్దలపల్లి గంగాధరప్ప ఏపీ కురుబ, కురుమ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బుక్య కాలే నాయక్ ఏపీ ట్రైబల్స్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు సభావాత్ సోమ్లా నాయక్ ప్రసంగించారు.తొలుత గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఇతర ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన గావించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి మిగతా 2 లో...

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ - 77 మంది ఉత్తమ ఉపాధ్యాయులుకు సన్మానం - జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం విజయవంతం

ఉత్తమ హెచ్ఎంలు గంధమనేని శ్రీనివాసులు, ఫమీద లను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, డీఈఓ, ఏపీసీ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ సెల్యూట్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం 2025 సందర్భంగా నిర్వహించిన గురు పూజోత్సవం కార్యక్రమం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముం దుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే, జడ్పీ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్, తదితరులు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, గురు పూజోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను జిల్లాలో సుమారు 100 గ్రామాలు తిరిగి ఉంటానని, ఎంతో మారుమూల గ్రామాల్లో కూడా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని, అందరికీ వందనాలు తెలుపుతూ, ఎన్నికల నిర్వహణలో ఎంతో మంచి సేవలు చేశారని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిఫార్మ్స్, రేషనలైజేషన్, యుడైస్, బడిబయట ఉన్న బడి ఈడు పిల్లలు అందరినీ బడిలో చేర్చే కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, ప్రతి పిల్లలను బడిలో ఉండాలని చేసే కృషికి మీరందరూ మిగతా 2 లో...

పెద్దారెడ్డే పెద్దదిక్కు..ప్రత్యామ్నాయానికి లేదు దిక్కు..!

- తాడిపత్రి వైకాపాలో ఆదిపత్యం కోసం ఆరాటం - వైకాపాలో మెజారిటీ ప్రాబల్యం పెద్దారెడ్డిదే

వైకాపా కేడర్‌కు లీడర్ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డే..!, పెద్దారెడ్డికి ప్రత్యామ్నాయంగా తరచూ నానుతున్న నాయకులు

తాడిపత్రి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:

అనంతపురం జిల్లాలోనే కాదు రాష్ట్ర స్థాయిలో తాడిపత్రి నియోజకవర్గమంటే ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ రాజకీయ ప్రాబల్యానికి ఉన్నంత శక్తి ఏ ఇతర రంగంలో లేదని చెప్పాలి. ఏ వ్యక్తయినా, ఏ వ్యవస్థయినా ఎదగాలంటే

ఇక్కడ రాజకీయ శక్తులకు ఒదిగి ఉండాల్సిందే. అలాంటి ప్రత్యేకతను సంతరించుకున్న తాడిపత్రి నియోజకవర్గంలోని వైకాపాలో కొద్ది రోజులుగా అంతర్గత పోరు సాగుతోందనే ఊహాగానాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ప్రత్యర్థులు కూడా ఈ ఊహాగానాలకు విస్తృత ప్రచారం చేస్తూ అగ్నికి ఆజ్యం పోస్తున్నట్లు తమ చతురతను ప్రదర్శిస్తున్నారు. ఏ పార్టీలోనైనా ద్వితీయ శ్రేణి నాయకులు నియోజక వర్గ స్థాయి నాయకులుగా, నియోజకవర్గ స్థాయి నాయకులు శాసనసభకు ప్రాతినిధ్యం వహించాలనుకోవడం కూడా సహజమే. అందులో భాగంగానే వైకాపాలో కూడా నియోజకవర్గ స్థాయి నాయకులు శాసనసభకు ప్రాతినిధ్యం వహించడానికి తమకున్న అవకాశాలను వెతుక్కోవడం, వాటిని విస్తృత పరుచుకోవడం జరుగుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలోని ప్రత్యర్థి పార్టీలో శక్తివంతుడని పేరు తెచ్చుకున్న నాయకున్ని ఎదుర్కోవడానికి వైకాపాలో కూడా ఆ స్థాయిని తట్టుకునే పెద్దారెడ్డికే పార్టీ కేడర్ మొగ్గు చూపుతోంది. కొందరు సొంత పార్టీ నాయకులతో పాటు ప్రత్యర్థి పార్టీ నాయకులు చేస్తున్న ఊహాగానాలకు విస్తృత ప్రచారం కల్పించినా వైకాపా అధినేత దృష్టిలో మాత్రం ప్రస్తుతం కేతిరెడ్డి పెద్దారెడ్డే కనిపిస్తున్నట్లు ఆ పార్టీ పెద్దలు చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన రాష్ట్ర స్థాయి నాయకుల వద్దకు తాడిపత్రికి చెందిన ఏ ద్వితీయ శ్రేణి నాయకులు వెళ్లినా, నియోజకవర్గ స్థాయి నాయకులు వెళ్లినా కేతిరెడ్డి పెద్దారెడ్డితో కలసి పనిచేయండని చెబుతుండటం, అలాంటి వారు అధినేతను కలసినప్పుడు పార్టీ కోసం బాగా పనిచేయండి సముచిత స్థానం కల్పిస్తామని చెబుతున్నారే తప్ప ప్రత్యామ్నాయ శక్తి మీరేనని ఏ ఒక్కరికి చెప్పకపోవడం గమనార్హం. తాడిపత్రికి చెందిన ఆ పార్టీ నాయకుల బలాబలాలను ఆ పార్టీ శ్రేణులు బేరీజు వేస్తున్న పరిస్థితిని ఒకసారి పరిశీలిస్తే..!

:కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, వైకాపా సమన్వయకర్త, తాడిపత్రి.

2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని యాడికిలో పర్యటించినప్పుడు ఆయనకు వ్యతిరేకంగా తెదేపా శ్రేణులు చేపట్టిన నిరసన నేపథ్యంలో పోలీసులు చేతులెత్తేశారు. ఈ విషయం తెలిసిన కేతిరెడ్డి పెద్దారెడ్డి తన అనుచరులతో ఉన్న ఫలంగా కదలివచ్చి జగన్ పర్యటన సజావుగా సాగడానికి సహకరించిన తీరు పెద్దారెడ్డికి టికెట్ తెచ్చిపెట్టింది. ప్రత్యర్థులను ఎదుర్కోగల సమర్థుడు, పార్టీ శ్రేణుల్లో మనోధైర్యాన్నిచ్చే నాయకుడు అని భావించి జగన్ టికెట్ ఇవ్వడం, మొదటి సారి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబాన్ని ఓడించడంతో నియోజకవర్గ వైకాపాకు పెద్దదిక్కుగా మారారు. అధికారం చేపట్టిన మిగతా 2 లో...

ఎన్నో దశాబ్దాల కలను నిజం చేసిన బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

- నేను ఇచ్చిన మాటను మీరు చేసిన సహాయాన్ని ఎన్నటికీ మరువను.

- ఇది మంచి ప్రభుత్వం. మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది. - చిన్నకోడిపల్లి గ్రామస్తులు

మంత్రి సవిత తెదేపా నాయకులు భూమి పూజ చేస్తున్న దృశ్యం, 30 ఏళ్ల కల నెరవేరిందని పూలతో లంకరించిన మహిళలు, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి సవిత

రొద్దం. సెప్టెంబర్ 4 ప్రభాతవార్త.

మీరు చూపించిన ఆదరణ ఉత్సాహం ఎన్నటికీ మరువలేనిది ఎన్నికల్లో నేను ఇచ్చిన మాట ప్రకారం మీ గ్రామానికి రోడ్డు వేసే రోజే మీ గ్రామానికి వస్తానన్నాను ఈ రోజున బీటీ రోడ్డు భూమి పూజ కార్యక్రమానికి వచ్చానని చిన్నకోడి పల్లి గ్రామస్తులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలియజేసింది. మండల పరిధిలోని చిన్నకోడిపల్లి కందుకూర్లపల్లి గ్రామ ప్రజలు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు భూమి పూజ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని అనంతరం గ్రామ ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలు అందించి మిగతా 3 లో...

02ATP27_02ATP27.qxd 05-09-2025 PM 10:58 Page 1

ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు వస్తాయా లేదా..?

మొదటిపేజీ తరువాయి... ప్రస్తుతం ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను నిలుపుదల చేయడం వల్ల విదేశాల నుంచి ప్రతియేటా వచ్చే 350 నుంచి 500 కోట్ల రూపాయలు నిధులు ఆగిపోయాయని, కూటమి ప్రభుత్వం చొరవతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కొత్తగా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను ఇప్పించామని అనంతపురంలో ఈ నెల 10వ తేదిన జరిగే బహిరంగ సభలో కూటమి ప్రభుత్వ ముక్యులు ప్రకటించబోతున్నారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను నిలుపుదల చేసిన నేపథ్యంలో కొత్తగా ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకునే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడం ఒక ఎత్తు అయితే, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపిలు చొరవ తీసుకుని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసి ఒత్తిడి తీసుకురావడం మరొక ఎత్తు. తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు చేసిన ఈ ప్రయత్నాన్ని జిల్లా ప్రజలు, ఆర్డిటి అభిమానులు, ఎన్జీఓల ప్రతినిధులు అభినందిస్తున్నారు. అయితే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని టిడిపి ఎమ్మెల్యేలు, ఎంపిలు ఢిల్లీకి వెళ్లి ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు ఇవ్వాలని రాజకీయాలకు అతీతంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్డిటి చేసిన సేవలను గుర్తించి కేంద్రానికి లేఖ రాశారు. యువతనే నారాలోకేష్ సూచన మేరకు టిడిపి ఎంపిలు శ్రీకృష్ణ దేవరాయలు, సతీష్ తదితరులు గట్టిగా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతుల విషయంలో ఢిల్లీకి వెళ్లి సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపారు. అయినప్పటికీ నూతనంగా కూడా ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు రాకపోవడం వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లాలో అభివృద్ధి, సేవా కార్యక్రమాలు ఆగిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఆర్డిటి సేవలు కొనసాగిస్తూ వస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో దివంగత నేత విన్సెంట్ ఫెరర్ నేతృత్వంలోని ఆర్డిటి సేవలు అన్ని ఇన్నీ కావు విద్య, వైద్య రంగాలతోపాటు మహిళల అభివృద్ధి, రైతులు, రైతు కూలీలు వివిధ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో ఆర్డిటి చేస్తున్న సేవలు అన్ని ఇన్ని కావు, ఆర్డిటి 1969లో విన్సెంట్ ఫెరర్, అన్నే ఫెరర్ ఏర్పాటు చేస్తే, ఆ సంస్థ ప్రతినిధులు, డైరెక్టర్లు వివిధ రూపాల్లో చేసిన కృషి ఫలితంగా అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ వచ్చింది, ఫీల్డ్ స్థాయిలో ఎన్నో నివేదికలను తయారు చేసి స్పెయిన్, ఆస్ట్రేలియా, అమెరికా రాష్ట్ర దేశాలకు నివేదికలు పంపాయి. ఆ నివేదికల ఆధారంగా ఆర్డిటి చేస్తున్న సేవా కార్యక్రమాలను స్వయంగా చూడటం, నివేదికలను పరిశీలించడం ద్వారా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులతో విదేశీనిధులు రావడం, ఆనిధులతో వివిధ,అభివృద్ధి, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. స్పెయిన్ నుంచి ఎక్కువగా ఎఫ్‌సిఆర్‌ఏ కింద విదేశీ నిధులు వచ్చాయి. ఏడాదికి వివిధ దేశాల నుంచి ఆర్డిటికి 350 నుంచి 500 కోట్లరూపాయలదాకా ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులతో మనకు నిధులు వచ్చాయి. ఆ నిధులతో రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సమాంతరంగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలను ఆర్డిటి నిర్వహిస్తూ వస్తోంది. ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు నిలుపుదల చేయడం వల్ల ఆర్డిటి సంస్థ కష్టాల్లో పడింది. ఆ ప్రభావం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌పైన పడటం ఒక ఎత్తు అయితే ఉమ్మడి అనంతపురం జిల్లాపైన తీవ్ర ప్రభావితం చూపుతోంది. ఉదాహరణకు ఆర్డిటి నిర్వహిస్తున్న ఆసుపత్రిలో ఏడాదికి 8.5 లక్షల ఔట్ పేషంట్స్, 60వేల ఇన్‌పేషంట్స్ ఉన్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఆర్డిటి ఆసుపత్రుల్లో ఏడాదికి 15వేల సర్జరీలతోపాటు 4900మంది హెచ్ఐవి పేషంట్లకు చికిత్స, 170 మంది చిల్డ్రెన్స్‌కు తలసీమియా ట్రీట్‌మెంట్, నిర్వహిస్తున్నారు. అదే విధంగా ఉన్నత విద్య చదివించేందుకు ఆర్డిటి తరుపున ఏడాదికి 2,697 మందికి స్కాలర్‌షిప్స్‌ను 2004 నుంచి ఇస్తున్నారు. ఈ ఏడాది ఉన్నత విద్యను చదివించే కార్యక్రమానికి నిధుల సమస్య వల్ల ఆర్డిటి నిలుపుదల చేసింది. ఇదే విధంగా క్రీడలు, మహిళలు ఉపాధి హామీ కార్యక్రమాలు, కరువు నివారణ చర్యలు, గృహ నిర్మాణం, తదితర ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆర్డిటి నిర్వహిస్తూ వస్తోంది. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్నాళ్లూ సహకరిస్తూ వచ్చాయి. దేశంలో పలు ఎన్‌జిఓలకు కేంద్రం ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను నిలుపుదల చేసిన నేపథ్యంలో ఆర్డిటికి కూడా నిలుపుదల చేశాయి. అయితే అనంతపురం కేంద్రంగా ఉన్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్(ఆర్డిటి) చేస్తున్న విభిన్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులను ఇప్పిటికైనా మంజూరు చేస్తుందని జిల్లా ప్రజలు కొండంత ఆశతో ఉన్నారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతులు రాకపోతే ఇప్పుడిప్పుడే సాగునీటి సౌకర్యాలతో అభివృద్ధి బాటలోకి అడుగులు వేస్తున్న ఉమ్మడి అనంతపురం జిల్లాకు పెద్ద నష్టమే జరుగుతుంది. ఈ విషయంలో రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం స్పందించి తగిన రీతిలో జిల్లాప్రజలకు న్యాయం చేస్తారని, ఈ నెల 10వ తేదిన అనంతపురంలో జరిగే బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు స్పందించి ఆర్డిటి విషయంలో ప్రకటన చేస్తారని, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

మొదటిపేజీ తరువాయి... యోధులుగా, సైనికులుగా పనిచేస్తున్నారని, ఉపాధ్యాయులు అందరికీ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, ఈ కార్యక్రమంలో అందరూ కలిసి కట్టుగా కృషి చేద్దామని తెలిపారు. ఏదైనా ఒక ప్రొఫెషన్ కోర్సు వారు అదే విభాగంలో నిష్ణాతులు చేస్తారని, అదే ఉపాధ్యాయులు ఐతే డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, రాజకీయ నాయకులు తదితరులను తయారు చేస్తారని, ఎంతో పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని తెలిపారు. రేషనలైజేషన్ మన జిల్లాలో చక్కగా చేశారని కొనియాడారు. కలెక్టర్‌గా తాను తొందర్లోనే స్కిల్ డెవలప్మెంట్ అధికారితో కలిసి కార్యాలయ పని వేళల అనంతరం ఔత్సాహిక జాబ్ ఆస్పిరెంట్స్ కు మార్గదర్శనం కొరకు ఒక గంట జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని, అందులో గ్రామీణ ప్రాంతం నుండి కూడా ఎవరైనా పాల్గొనవచ్చని, అక్కడ అడిగే ప్రశ్నలు, జవాబులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వీడియోలు తయారు చేస్తామని, తద్వారా ఒక పుస్తకాన్ని విడుదల చేస్తానని తెలిపారు. విద్యారంగంలో మరిన్ని మంచి మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం సంతోషమన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పుతూ విజ్ఞానాన్ని పెంపొందిస్తున్న గురువులు ఎంతో గొప్పవారని, ఉపాధ్యాయులకు సమాజంలో గొప్ప స్థానం ఉందని, వారు ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. ఉత్తమ అవార్డులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. పూర్వజన్మ సుకృతం ఉంటేకానీ టీచర్ బాధ్యత దొరకదని, దీనితో ఎంతోమంది గొప్ప గొప్పవారిని తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. కలెక్టర్ ను కానీ, ప్రజా ప్రతినిధులను, అధికారులను తదితర గొప్ప గొప్ప వారిని తీర్చిదిద్దే గొప్ప దేవుళ్ళు ఉపాధ్యాయులు అని పేర్కొన్నారు. ఎంతోమంది దేశానికి ఉపయోగపడేవారిని తయారు చేసే వారు ఉపాధ్యాయులు అని, ఉపాధ్యాయులుగా పని చేయడం ఎంతో అదృష్టం అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 77 మందికి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు రావడం సంతోషకరమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి గురువులు అంటే ఎంతో ప్రేమ అని, ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక అంశాలను తొందరగా ఇస్తుందని తెలియజేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రోత్సహించే దిశలో అనేక పథకాలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మంచి నాణ్యతగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను సన్న బియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తోందని, అలాగే సర్వేపల్లి రాధకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పుస్తకాలు, షూ, నోట్ పుస్తకాలు, బ్యాగ్ తదితరాలు కలిగిన వాటిని పాఠశాల ప్రారంభ దశలోనే అందించామని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికి వర్తించేలా విద్యను ప్రోత్సహిస్తూ 15 వేల రూపాయలను అందించామని తెలిపారు. అనంతపురం నియోజకవర్గంలో 5 స్కూల్స్ అప్గ్రేడ్ చేశారని, ఇందుకు కలెక్టర్, డీఈఓకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిప్యూటీ డీఈవోలు శ్రీనివాసరావు, మల్లారెడ్డి, జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏడి శ్రీనివాసులు, డిసిఈబి సెక్రెటరీ గంధమనేని శ్రీనివాసులు, పలువురు ఎంఈవోలు , అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ కృతజ్ఞతలు : డీఈఓ ప్రసాద్ బాబు : జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవానికి విచ్చేసి విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులు

మొదటిపేజీ తరువాయి...పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమం చివరిగా గురుపూజోత్సవం 2025ను పురస్కరించుకొని విద్యారంగమునకు చేసిన విశిష్టసేవలకు గుర్తింపుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన ప్రధానోపాధ్యాయులు మరి ఎస్ ఓలు 10, పిజిటి03, స్కూల్ అసిస్టెంట్ తెలుగు 03, ఎస్సే ఇంగ్లీష్ 05, ఎస్ఎం గణితం 06, ఎస్ఏ ఫిజికల్ సైన్స్ 03, ఎస్ ఏ సోషల్ 01, ఎస్ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్ 04, పిఎస్ హెచ్ఎం 07, ఎస్జీటీ29, మొత్తం 71 మంది ఉపాధ్యాయులకు ఘనంగాసత్కరించి జ్ఞాపికలను ప్రశంసా పత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిలు శ్రీనివాసరావు, వైవిమోహన్, లాజర్ ఎంఈఓలు జాన్ రెడ్డప్ప సోమశేఖర్ నాయుడు గోపాల్ నాయక్ వెంకటరమణ హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి సామర్లకోట ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు

పెద్దారెడ్డే పెద్దదిక్కు.. ప్రత్యామ్నాయానికి లేదు దిక్కు..!

మొదటిపేజీ తరువాయి... తర్వాత ప్రజలను, అధికారులను గౌరవించే తీరు, నమ్మినవారి పట్ల చూపిన విశ్వాసం, వ్యాపారుల పట్ల చూపిన స్వేచ్ఛా భావం, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం పెద్దారెడ్డికి చక్కటి గుర్తింపును తెచ్చి పెట్టాయి. అందరిలాగే ఆయన చుట్టూ ఉన్న కోటరి చేసిన కొన్నిఅక్రమాలు, తప్పుదారి పట్టించేలాచేసిన సలహాలు,సూచనలు ఆయనకు కొంత మచ్చతెచ్చిపెట్టాయని చెప్పవచ్చు. 2024 ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో నియోజకవర్గంలోకి ప్రవేశించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో పెద్దారెడ్డికి రాష్ట్రస్థాయిలో సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చోటు చేసుకోవడం, అంతే స్థాయిలో ఆయన పట్ల సానుభూతితో కూడిన సానుకూల అభిప్రాయం వ్యక్తమవుతుండటం విశేషం. నియోజకవర్గంలోని కొన్ని వర్గాల్లో పెద్దారెడ్డికి ప్రత్యామ్నాయంగా కొందరు నాయకులు కనిపిస్తున్నా రాష్ట్రస్థాయిలో పెద్దారెడ్డికి వచ్చిన గుర్తింపు మరొకరికి లేదనే చెప్పాలి. ఆ పార్టీ అధినేత కూడా పెద్దారెడ్డి పరిస్థితిపై రాష్ట్రస్థాయిలో చర్చ లేవనెత్తడం గమనార్హం. ప్రస్తుతానికి నియోజకవర్గంలో ఆ పార్టీకి పెద్దారెడ్డి మినహా మరో ప్రత్యామ్నాయం లేదనే చెప్పాలి.

:కొనుదల రమేష్‌రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి,తాడిపత్రి.

2014నుంచి తాడిపత్రి వైకాపాలో చురుగ్గా పాల్గొంటూ, వైకాపా అధినేత జగన్‌వద్ద చక్కటిగుర్తింపు తెచ్చుకున్నారు. ఒకప్పుడు ఆపార్టీకి నియోజకవర్గం లో దిశానిర్దేశం చేసే స్థాయిని పార్టీ కల్పించినా వద్దనుకొని వెనుకడుగు వేయడం వల్ల ఆయన వెనుకబడిపోయారు. ప్రస్తుతం అదే స్థాయి గుర్తింపు కోసం పావులు కదుపుతున్నా ఆస్థాయిని అందుకోలేక పోతున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను, కార్యకర్తలను నడిపించడంలో చురుగ్గా పాల్గొంటూ ద్వితీయస్థానంలో పార్టీతో పాటు కార్యకర్తల గుర్తింపును పొందుతున్నారు. విద్యాసంస్థలద్వారా, రమేష్‌రెడ్డి కాలనీలో పేదలకు ఉచిత స్థలాలుఇవ్వడంద్వారా,సామాజిక కోణంలోనూబాగా గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లోని పార్టీ కేడర్‌లో ప్రత్యర్థి పార్టీ నాయకులను ఎదుర్కోగల సత్తా ఇంకా సాధించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి . పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డి, భోగాతి నారాయణరెడ్డి వంటి నాయకుల అండతో తాడిపత్రి సమన్వయకర్త స్థానం కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. తరచూ వైఎస్ జగన్‌ను కలుస్తూ సామాజిక మాధ్యమాల్లో కొంత ఆసక్తిని రేకెత్తిస్తున్నా పెద్దారెడ్డి అస్త్రసన్యాసం చేస్తే తప్ప ఈయనకు పార్టీ పగ్గాలు దక్కే అవకాశం లేదని పలువురు పేర్కొంటున్నారు.

:వీఆర్ రామిరెడ్డి, వైకాపా మాజీ అభ్యర్థి.

గత రెండు నెలలుగా నేను కూడా మళ్లీ రేసులోకి వచ్చానంటూ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించుకుంటున్న వీఆర్ రామిరెడ్డి 2019 ఎన్నికల అనంతరం తాడిపత్రి వైకాపా శ్రేణులకు గానీ, పార్టీకి గాని అందుబాటులో లేకుండా పోయారు. తానుబరిలో ఉన్నప్పుడు ఆర్థిక వనరులను కార్యకర్తలు, నాయకులకు పుష్కలంగా సమకూర్చి తాను స్థానికేతరుడననే భావనను దూరం చేసుకున్నారు. అయితే ఆభావనను అలాగే కొనసాగించలేక పోవడం, 2024 ఎన్నికల్లో పక్కజిల్లాలోని ఓ నియోజకవర్గ తెదేపా అభ్యర్థి గెలుపుకు బాగా కృషి చేశారనే అపవాదును మూటగట్టుకోవడం, ఆయన కొడుకు పూర్తిగా తెదేపా తీర్థం పుచ్చుకున్నాడనే విషయాలను పార్టీతో పాటు పార్టీ శ్రేణులు కూడా మరచిపోలేదు. అంతేగాక తాడిపత్రిలో ప్రస్తుతం మరింత బలం పుంజుకున్న ప్రత్యర్థులను ఆయన ఎదుర్కోలేడనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో బలంగా నాటుకుపోయింది.

:అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తాడిపత్రి.

రూపాయి డాక్టర్‌గా స్థానికులందరికీ సుపరిచితుడైన డాక్టర్ అనిల్ వెంకట ప్రసాద్ రెడ్డి గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి మూడో స్థానంలో నిలిచారు. ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణను గుర్తించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గతేడాది మార్చిలో ఆయనకు వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పట్టం కట్టారు. దీంతో గతేడాది జరిగిన సాధారణ ఎన్నికల్లో పార్టీగెలుపుకోసం బాగానేకృషిచేశారు. ఆతర్వాతరీకాల్ చంద్రబాబు కార్యక్రమాన్ని పట్టణంలో విజయవంతంగా నిర్వహించడంలో ఆయన తన వంతు పాత్ర చక్కగా పోషించారు. అడపా దడపా పార్టీ అధినేతను కలుస్తూ ఆయన వద్ద చక్కటి గుర్తింపును తెచ్చుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నాయకులు, కార్యకర్తల్లో ఆయన ఇంకా గుర్తింపు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. విద్యావంతుడు కావడంతో మొండిగా ముందుకు వెళ్లలేరని, తాడిపత్రిలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా మొండిగా ముందుకు దూసుకొనిపోయే నాయకుడేకావాలనే అభిప్రాయంపార్టీశ్రేణుల్లో నెలకొనడంతో ఈయనకు ఇప్పట్లో అవకాశం దక్కే పరిస్థితి కనిపించడం లేదు.

:ఫయాజ్ బాషా, రాష్ట్ర మైనారిటీ నాయకుడు, తాడిపత్రి.

తన సేవా కార్యక్రమాలతో పేద వర్గాల్లోనూ, వడ్డీలేని రుణాల ద్వారా బీడీ కార్మికుల్లోనూ, నియోజకవర్గ వ్యాప్త ముస్లిం వర్గాల్లో ఓ చక్కటి గుర్తింపును తెచ్చుకున్నారు. ఏపార్టీలో ఉన్నా పార్టీ అభ్యున్నతికి తనవంతు కృషి చక్కగా చేస్తారనే గుర్తింపు ఉంది. తన సామాజిక వర్గంలో తిరుగులేని నాయకుడనే పేరున్న ఈయన కార్యకర్తలకు, అనుచరులకు సరైన సమయంలో అందుబాటులో ఉండరనే అపవాదును మూటగట్టుకున్నారు. నేరుగా పార్టీ అధినేతలతో సత్సంబంధాలు పెట్టుకునే ఈయన ఎమ్మెల్యే అభ్యర్థులకు భవిష్యత్తు పోటీదారుడవుతారనే ఆలోచనతో అణచివేతకు గురిచేస్తుంటారనే సానుభూతి కూడా నియోజకవర్గ వ్యాప్తంగా ఉంది. ఒక సామాజిక వర్గానికి సంబంధించి కీలక పాత్ర పోషించే నాయకునిగా చక్కటి గుర్తింపు ఉన్నప్పటికీ బలమైన సామాజిక వర్గ నేతలున్న ఈ నియోజకవర్గంలో తనను ఎమ్మెల్యే స్థాయికి ఎదగనిస్తారనే ఆశలేదని తన సహచర నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకుల వద్ద తరచూ ఆయన చెబుతుంటారనే అభిప్రాయం వినిపిస్తోంది.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

మొదటిపేజీ తరువాయి... ఆర్థిక భరోసా అందించామని ఉచిత బస్సు పథకంతో ప్రతి మహిళకు తోడుగా ఉంటున్నామని, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ల పోస్టులు భర్తీచేయుటకు చర్యలు తీసుకున్నామని అన్న క్యాంటీన్లతో పేదల కడుపు నింపుతున్నామని ఉచిత ఇసుక అమలుతో భవన నిర్మాణరంగాన్నిఆదుకున్నామని, మద్యం షాపుల్లో గీత కులాల వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించామని ఏడాది కూటమి పాలనలో రాయలసీమకు హంద్రీ నీవా ద్వారా నీళ్లు వచ్చాయని గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని ఇలాంటి బృహత్తర కార్యక్రమాలను ఈనెల 10న ముఖ్యమంత్రి సభలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గతప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని మంత్రి తెలిపారు. అంతేగాక ప్రస్తుతం ఆయా నియోజకవర్గాలలో ఉన్న గ్రామాలలో బీటీ రోడ్లు డ్రైనేజీలు, గోపురం షెడ్లు, సిసి రోడ్లు తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. అనంతపురంలో జరిగే సభలో కనివిని ఎరుగని రీతిలోపెద్దఎత్తున లక్షలాదిమంది హాజరవుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా సభా వేదిక, జోరుగా సాగుతున్న వివిధ పనులను మంత్రి పరిశీలించి ముఖ్య నాయకులతో పలు అంశాలపై చర్చించారు. అలాగే భద్రత ఏర్పాట్లు , సభకు హాజరయ్యే వారికి వసతుల కల్పన , హెలిపాడ్ ఏర్పాట్లు తదితర విషయాలను స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ద్వారా మంత్రి అడిగి తెలుసుకున్నారు. నాయకులు సమన్వయంతో ముఖ్యమంత్రి సభను విజయం చేయాలని మంత్రి కోరారు. మంత్రితోపాటు హిందూపురం పార్లమెంటు సభ్యులు బి.కె. పార్థసారథి, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ , ఆప్కాబ్ చైర్మన్ గండి వీరాంజనేయులు, ఆర్టీసీ రాయలసీమ జోన్ చైర్మన్ పూల నాగరాజు, సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ , ముంటిమడుగు కేశవరెడ్డి అహుడ చైర్మన్ టి సి వరుణ్ పలువురు నాయకులు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

-వేలాది మందితో భారీ ర్యాలీ

ముస్లింలు భారీగా ర్యాలీ చేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మహమ్మద్‌ప్రవక్త 1500 జన్మదినాన్ని పురస్కరించుకుని గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాల్లో శుక్రవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు గావించారు. మహమ్మద్‌ప్రవక్త సూచించిన ఉపదేశాల మేరకు ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేస్తూ తమ జన్మ ధన్యం చేసుకోవాలని

ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసిన దృశ్యం

మతపెద్దలు తమ బోధనలతో ఉపదేశించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో వేలాది మంది ముస్లింలు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఖాజా బందే నవాజ్ దర్గా నుండి గాంధీ సర్కిల్, బిసి కాలనీ, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా, కోట వరకు ర్యాలీ కొనసాగింది. బోలో తక్బీర్...అల్లాహు అక్బర్...అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలో ఏర్పాటు చేసిన మక్కా, మదీనా, నమూనా ప్రతిమలు ప్రజలను ఆకర్షించాయి. అదేవిధంగా గాంధీచౌక్ వద్ద ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీలో హాజరైన వారికి, వాహనదారులకు, మజ్జిగ అరటి పండ్లు, రొట్టెలు, సమోసాలు పంపిణీ చేశారు. అదేవిధంగా మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజానీకానికి పానీయాన్ని పంపిణీ చేశారు. వేల సంఖ్యలో ముస్లింలు హాజరు కావడంతో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో అల్లా పేరు మీద ర్యాలీలో కొనసాగారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిలాద్ ఉన్ నబీ మహమ్మద్‌ప్రవక్త జయంతిని పురస్కరించుకుని టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్‌చైర్పర్సన్ వన్నూర్‌బీ ముస్లింలకు శుభాకాంక్షలు తెలియచేశారు.

క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లు ఆవిష్కరణ

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుంతకల్లు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 28 నుండి కసాపురం గ్రామంలోని మారుతినగర్‌లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లను శుక్రవారం కసాపురం ఎస్ఐ టి.పి వెంకటస్వామి ఆవిష్కరించారు. భగత్‌సింగ్ 119వ జయంతి సందర్భంగా ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్, పట్టణ కార్యదర్శి సురేంద్రబాబులు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనే టీమ్‌లు ఈనెల 25 లోపు నమోదు చేసుకోవాలని కోరారు. మొదటి బహుమతిగా 20,016 రూపాయలు, రెండవ బహుమతి 10,016 రూపాయలు, మూడవ బహుమతి 5,016 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలకు 8897729429, 990850432, 8919026797 నెంబర్లను సంప్రదించాలన్నారు. యువత పెద్ద సంఖ్యలో హాజరై టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు చక్రవర్తి, ఎర్రిస్వామి, తిరుపాల్, త్యాగరాజ్, రాజశేఖర్, కావలి రమేష్, రంగా, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

దాతలు ఇచ్చిన స్థలంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కట్టాలి

ప్రభుత్వ పాఠశాల ఆవర

యంపి నిధులతో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపి,ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో యంపి నిధులతో ,5లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని ఎంపి అంబికా లక్ష్మినారాయణ,ఎమ్మెలే బండారు శ్రావణీశ్రీ ప్రారంభించారు. గురుకుల పాఠశాల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ గురుకుల పాఠశాల్లో మౌళిక సదుపా యాల కోసం విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ అనేక మార్పులు తీసుకొచ్చారు .రాజకీ యాలకు సంబందలేకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలను ఏర్పాటుచేశారు.టీచ్చర్స్ పేరెంట్ సమావేశాలు నిర్వహిం చారు.విద్యార్థుల విద్యాభ్యాసం కోసం కృషిచేస్తు న్నారు.గత వైసీపీ ప్రభుత్వం లో విద్యాలయాల్లో రాజకీయ రంగులు బొమ్మలు పేర్లు తీసుకొచ్చారు.విద్యావ్యవస్థను అస్తవ్యస్తంగా చేసిందని విమర్శించారు. విద్యా ర్థులకు ఇచ్చే జనన కుల ఆదాయ ఇతరాత్ర ధృవీకరణ పత్రాలను బొమ్మలను వేసుకొని నియంతపాలన చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకవిద్యాశాఖలో అనేక మార్పులు చేశారు.డొక్కా సీతమ్మ పథకం కింద నాణ్యమైన భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,టీడిపి నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

బికెయస్ లో ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకల సందర్భంగా శాంతియుత ఐక్యతకు ప్రతీకగా ముస్లిం సోదరులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ ఖాజీ హాఫీజ్ జాహిద్ హుస్సే న్‌షా ఖాద్రి సాహెబ్ మాట్లాడుతూ సర్వ సృష్టికర్త అయిన అల్లాహ్ మానవ మార్గదర్శకం కోసం పంపిన ఒక లక్ష24 వేలమంది ప్రవక్తలలో చిట్టి చివరి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) జన్మదినాన్ని ఈద్ మిలాద్ ఉన్ నబీ అంటారని ఇది ఇస్లామిక్ క్యాలండర్‌లోని రబీ ఉల్ అవ్వల్ అనే మూడవ నెలలో వస్తుందని తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ప్రవవక్త పుట్టినరోజును గుర్తుచేసుకొని ఆయన బోదనలను స్మరించుకుంటూ శాంతి యుత ర్యాలీ,వ్యాధిగ్రస్తులకు పళ్ళు ఫలహారాల వితరణ బాటసారులకు త్రాగునీరు,అన్నదానన నిర్వహిం చారు.స్నేహపూర్వక ఐక్యతకు నిదర్శనంగా జరుపు కొనే ఒక పవిత్రమైన పండుగని పేర్కొ న్నారు. కరణ,శాంతి ఐక్యత తదితిర ప్రవక్త మహమ్మద్ రసూల్ వారి భోదనలు అందరికి ఆదర్శమని తెలిపారు. అనంత రం ప్రపంచశాం తికోసం జుమా ప్రార్థనలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా బాటసారు లకు పార్టీలకు అతీ తంగా శీతల పానీయాలు అన్న దానకార్యక్ర మాలు నిర్వహించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లీమ్ సోదరులు

మంచి ఉపాద్యాయుడు ఒక సామాజిక వైద్యుడు

- శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్‌రెడ్డి - ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

పామిడి, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త

మంచి ఉపాద్యాయుడు ఒక సామాజిక వైద్యుడు అని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్‌రెడ్డి పేర్కొన్నారు. ఉపాద్యాయ దినో త్సవాన్ని పురస్కరించుకుని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శుక్ర వారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నైతిక విలువను పరిరక్షించే భాద్యత ఉపాద్యాయులదే అని ఉపాద్యా యుడు ఉద్యోగి మాత్రమే కాదు సమాజ నిర్మాత అన్నారు. ఉపా ద్యాయ వృత్తిపై తనకున్న అభిమానాన్ని చాటిచెప్పిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గురువుగా తన బాద్యతను అంకితభావంతో నిర్వర్తించి పలువురికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ప్రతి ఉపాద్యాయుడు తన జీవితంలో నిత్య విద్యార్థి అని నిత్యం వెలుగుతూ కరుగుతూ తాను మరొకరి భవిష్యత్తుకు మార్గనిర్దేశకులుగా మారుతున్నారని తెలియజేశారు. ఉపాద్యాయ జీవితం అనిర్చనీయమన్నారు. సమాజాభివృద్ధిని ఆకాంక్షిస్తూ విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని దేశ ప్రగతిలో మేము సైతం అంటూ ఉపా ద్యాయులు విద్యనందిస్తూ విద్యా ర్థులకు బంగారు భవిష్యత్తును ఇస్తున్నా రన్నారు. ఉపాద్యాయులు అందిస్తున్న సేవలు చిరస్థాయిగా నిలిచి పోతా యని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అందించిన సేవలను స్మరించుకుంటూ ఉపాద్యాయ దినో త్సవ విశిష్టతను వివరించారు. అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రప టానికి పూలమాలలతో నివాళులు అర్పించి కేక్‌ను కట్ చేసి పలువురి పంచిపె ట్టారు. ఈకార్యక్ర మంలో పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి, ఉపాద్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాద్యాయ దినోత్సవ విశిష్టతను వివరిస్తున్న సంతోష్‌రెడ్డి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి కేక్‌ను కట్ చేస్తున్న సంతోష్‌రెడ్డి.

వాహన మిత్రను కొనసాగించకుంటే కార్మికుల పక్షాన పోరాడుతాం

- వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

వైసిపిప్రభుత్వంలో అమలు చేసిన వాహన మిత్ర పథకాన్ని అమలు చేయాలని లేని పక్షంలో కార్మికుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి పేర్కొన్నారు. ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని అమల్లోకి తెచ్చి ఆటో కార్మికులను నిలువునా ముంచి ందని విమర్శించారు. కార్మికులకు ఉపాధి లేకుండా ముందు చూపు లేకుండా ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తోందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో వాహన మిత్ర ద్వారా ఆటో కార్మికులకు ప్రతియేటా రూ.10 వేలు ఆర్థిక సాయం అందేదన్నారు. అధికారంలోకి వస్తే పథకాన్ని కొనసాగి స్తామని కార్మికులకు హామీలు ఇచ్చి నేడు అమలు చేయకపోగా ఉచిత బస్సు పేరిట ఆటో కార్మికుల పొట్ట కొట్టిందన్నారు. ఆటో కార్మికులకు ఉపాధి లభిం చేలా ప్రభుత్వం చొరవ చూ పాలని లేని పక్షంలో ఆందో ళన చేపడుతామని ఆయన హెచ్చ రించారు. కార్యక్రమంలో వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధా న కార్యదర్శి సంపంగి రామా ంజినే యులతోపాటు పలు సం ఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంఘీభావం ప్రకటిస్తున్న ఓబిరెడ్డి

చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా విద్య, వైద్య రంగాలు నిర్వీర్యం

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాల్సిందే..! - మాజీ మంత్రి సాకే శైలజానాథ్

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఎప్పుడు అధికారంలో ఉన్నా విద్య, వైద్య రంగాలను నిర్వీర్యం చేస్తుంటారని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావ డమే కాకుండా పేద విద్యార్థులకు మెడికల్ సీట్లను అందించాలన్న సంకల్ప ంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పార్లమెంట్‌కు ఒక మెడికల్ కళాశాలను తీసుకొచ్చారన్నారు. ఇందులో ఐదు కళాశాలలు దాదాపు నిర్మాణ దశలు పూర్తి చేసి మెడికల్ సీట్లు పొందే పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. మొదటి దశలో 10 మెడికల్ కాలేజీ లను బిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు చంద్రబాబు నా యుడు నాయ కత్వంలో క్యాబి నెట్ తీర్మాణం చేయడం సిగ్గు చేటు అన్నారు. పిపిఏ విధాన ంలో మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తే విద్యార్థులు నష్టపోవ డమే కాకుండా పేదలకు వైద్యం అందని పరిస్థితి ఏర్పడుతుం దన్నారు. ఇప్పటికై నా చంద్రబా బు తన విధానాన్ని మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాకే శైలజానాథ్

సమాజాన్ని శాంతివైపు నడిపించిన దివ్య చరితుడు మహమ్మద్ ప్రవక్త

- పామిడిలో ఘనంగా విలాద్ ఉన్ నభీ వేడుకలు

పామిడి,సెప్టెంబర్ 05 ప్రభాతవార్త

సమాజాన్ని శాంతివైపు నడిపిం చిన మహమ్మద్ ప్రవక్త దివ్య చరితుడు అని ముస్లిం మతపెద్దలు కొనియాడారు. విలాద్ ఉన్ నభీ పర్వదినాన్ని పురస్క రించుకుని దర్గా మసీద్ కమిటి, మదరసా చిన్నారులు, దర్గా మసీద్ జమాత్ శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త ఆజ్ఞానాన్ని పారద్రోలి ప్రజానికంలో విశ్వాసాన్ని నింపారని తెలిపారు. నీతి నిజా యితీ ప్రేమ త్యాగం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ జీవితాన్ని కొనసాగిం చిన మహమ్మద్ ప్రవక్త ప్రవచించిన సూత్రాలను పాటించేందకు ప్రేరణ కల్పించేదే మిలాద్ ఉన్ నభీ ముఖ్యఉద్దేశ్యం అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు మనందరి జీవితాలను శాంతి ధర్మ మార్గంలో పయనింపజే స్తా యని తెలియజేశారు. సకల లోకాల సృష్టికర్త అనంత కరుణామయుడు అపారకృపాసీలుడు అల్లా అంటూ సాటి వారిని గౌరవిస్తూ వారి ఆకలిని తీర్చే పవిత్ర ఆశయాలను కొనసాగించటంలో ముస్లిం సోదరులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ర్యాలీ చేపడుతున్న ముస్లిం సోదరులు.

దండు శ్రీనివాసులుకి శుభాకాంక్షల వెల్లువ

దండు శ్రీనివాసులకి శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నేతలు

దండు శ్రీనివాసులుకి పూల బొకేను ఇస్తున్న టిడిపి నేతలు

శింగనమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్‌గా నియమితులైన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులును శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు ఆయనను కలిసి శాలువాతో సత్కరించి, పూల బొకేను అందించి శుభాకాం క్షలు తెలిపారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు దాసరి గంగాధర్, బండి పరుశురామ్, శింగనమల ఆయకట్టు అధ్యక్షులు బోయ సత్యనారాయణ, మట్ల గొంది అనిల్‌కుమార్, రాజాబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ సురేష్, హమాలి నాగరాజు, వీరాంజినేయులు, కృ ష్ణారెడ్డి, నవీన్, చిన్న జలాలపురం సుధాకర్, ముంతా వెంకటేష్, టిఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బండి పరుశురామ్, గుమ్మేపల్లి నారా యణస్వామి, జి.వెంకటేష్, ఉల్లికంటి పల్లి చలమయ్య, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ మంత్రిని కలిసిన వాటర్ ప్లాంట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు.

అనంతపురం,

సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : అమరావతిలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను అనంత వాటర్ ప్లాంట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి వాటర్ ప్లాంట్ల కరెంట్ మీటర్లను కేటగిరీ 2 నుంచి కేటగిరి 3 లోకి మార్చా లని, అదనంగా వస్తున్న సర్కార్జీ లను, ట్రూ అప్ ఛార్జీలను తొలగిం చాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ఓనర్స్ విద్యుత్ కేటగిరి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంత ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్రెసిడెంటు రామ్మోహన్, వైస్ ప్రెసిడెంట్లు హరీష్, జగన్, వాటర్ ప్లాంట్ల ఓనర్లు విజయ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ మంత్రిని కలిసిన వాటర్ ప్లాంట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

అనంతపురం పట్టణం లోని అశోక్ నగర్‌లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశా లలో డాక్టర్ సర్వేపల్లి జయ ంతి ని పురస్కరిం చుకుని శుక్రవారం ఉపాధ్యాయ దినోత్స వం జరుపుకు న్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉత్తమ ఉపాధ్యాయ ఉపాధ్యాయు లను శ్రావణ్ కుమార్ రెడ్డిని, సునీల, వేణు మెమొంటోతో సన్మానించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలైన ఉపా ధ్యాయ, ఉపాధ్యాయుని పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ పుల్లారెడ్డి, ప్రిన్సిపాల్ రఘునాథ్ రెడ్డి, డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యా యుడు కేశవరెడ్డిలను సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

యూరియా పంపిణీని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ

శింగనమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి యు. ఉమామహే శ్వరమ్మ, సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు, మండల పరిధిలోని తరిమెల గ్రామ రైతు సేవా కేంద్రంలోని యూనియా పంపిణీని పరిశీలించారు. రైతులు ఏఏ పం టలు వేశారు, యూరియా పం పిణీ గురించి అడిగి తెలుసుక న్నారు. అధిక మోతాదులో ఎవరూ యూరియాను వాడరాదన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, జిల్లాకు కేటాయించిన యూరియా మోతాదు చేరిందన్నారు. రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోరాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం గ్రామంలోని భైర ఫెర్టిలైజర్స్, నిత్యట్రేడర్స్‌లోని ఎరువుల నిల్వలను, రికార్డులను తనిఖీ చేశారు. అధిక ధరలకు అమ్మరాదని, అలా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఆమె హెచ్చరించారు. ఆమె వెంట మండల ఏఓ అన్వేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ

టిడిపి నేతలతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సమావేశం

శింగనమల,

సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

అనంతపురం నగర శివారున ఈ నెల 10వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, కూటమి పార్టీల నేతలు పాల్గొనే సూపర్‌సిక్స్-సూపర్ హిట్ బహిరంగ సభను గురించి శింగనమల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

టిడిపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

వైయస్సార్ టీఏ ఆధ్వర్యంలో టీచర్స్ డే

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

గురుపూజోత్సవం సందర్భంగా వైఎస్ఆర్ టిఏ అనంతపురం జి ల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవా రం ఉపాధ్యాయ భవన్‌లో టీచర్స్ డే నిర్వహించారు.సుదీర్ఘకాలం ఉపా ధ్యాయ వృత్తిలో రాణించి తమ బోధనతో ఎంతోమంది విద్యార్థు లను ఉన్నత స్థాయికి తీర్చ దిద్దిన ఉపా ధ్యాయులను వైయస్సార్ టిఏ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆర్ సీతారామారావు రిటైర్డ్ హెడ్మాస్టర్, ఆర్.కాంతయ్య, ఏ రామచంద్రయ్య, ఎం.రోగప్ప, జి.రామ దాసు, జి.రామ్మోహన్ రెడ్డి, ఎం.సి సుధా కిరణ్, తదితర రిటైర్డ్ ఉపాధ్యా యులకు, గోపాల్ విశ్వనాథ్ రెడ్డిలను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పిడి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కూరపాటి నరసింహారెడ్డి, వైయస్సార్ టిఏ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, రాష్ట్ర జిల్లా నాయకులు గోవిందరెడ్డి, రవీంద్రా రెడ్డి, సిద్ధ ప్రసాద్, వెంకటరెడ్డి, రాధా కృష్ణారెడ్డి, ఓబిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వైఎస్ఆర్ టిఏ నాయకులు

ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాత సర్వేపల్లి రాధాకృష్ణ

- జెఎన్‌టియుఏ విసి సుదర్శనరావు

అనంతపురం సిటీ,

సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ప్రపంచానికే ఆదర్శంగా సర్వే పల్లి రాధాకృష్ణ సర్వేపల్లి రాధా కృష్ణ విద్యా విధానానికి వన్నె తెచ్చాడని జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. ఉపా ధ్యాయ దినోత్సవాన్ని పురస్క రించుకుని శుక్రవారం జెఎన్‌టి యుఏ ప్రాంగణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి రిజిస్ట్రార్ కృష్ణయ్యతో కలిసి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తికి సర్వేపల్లి రాధా కృష్ణ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థులను బాధ్యతా యుతమైన పౌరులుగా తీర్చ దిద్దడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషిస్తారని కొనియా డారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ సేవలను వారు స్మరించు కున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

ఆర్డీటి సంస్థకు ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేయాలని గ్రామ పంచాయతీ తీర్మానం

కూడేరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వానికి కమ్మూరు గ్రామ ప్రజల తరఫున కమ్మూరు గ్రామ సర్పంచ్ ఎక్కులూరి చిన్న రంగారెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ సమావేశం లో ఆర్డీటి సంస్థకు ఎఫ్సీఆర్ఏ రెన్యూవల్ చేయా లని గ్రామ పంచాయతీ తీర్మా నించడం జరిగింది. సమావే శంలో సర్ప ంచ్ రంగారెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేయడం ఏమ నగా పేద ప్రజలకు అండగా నిలిచిన ఆర్డిటి సంస్థ యొక్క సేవా కార్యక్రమాలైన విద్యా,వైద్యం ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు కట్టించడం దివ్యాంగులకు ప్రత్యేక విద్యాశిక్షణ కల్పించడం, రైతులకు కూడా అనేక సంక్షేమ కార్యక్రమాలు కలిగించింది. ప్రస్తుతం ఆర్డీటి సంస్థ కు విదేశీ నిధులు ఆగిపోవడతో పేద ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అలాగే రాష్ట్ర ప్రభుత్వం సంస్థకు అండగా నిలవాలని కోరుతున్నామని వెంటనే ఎఫ్సీఆర్ఏని రెన్యువల్ చేయాలని కోరుతున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో జయపురం సంజీవ రాయుడు, దాసరి గణేష్, కే.వన్నూరప్ప, పి.అభి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నేడు కార్యకర్తల సమావేశం

కూడేరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి ఈనెల 10వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా కేంద్రంలోని నిర్వహించే బహిరంగ సభకు విచ్చేస్తున్నారు. కావున ఈ సందర్భంగా, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుడం కొరకు టీడీపీ కార్యకర్తలతో చర్చించడానికి, కూడేరు మండలంలోని అన్ని గ్రామాల నుండి ముఖ్య నాయకులు నేడు కూడేరులోని టీటీడీ కల్యాణ మండపంలో పది గంటలకు జరిగే కార్యక్రమానికి విచ్చేసి సమావేశంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నామని మండల టీడీపీ కన్వీనర్ బొగ్గుల మురళి విలేకరుల సమావేశంలో తెలిపారు.

బొగ్గుల మురళి

కేజీబీవీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

కూడేరు,

సెప్టెంబర్ 5 ప్రభాత వార్త

మండల కేంద్రంలోని కేజీ బీవీ పాఠశాలల్లో శుక్రవా రం రోజున డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భ ంగా ఉపాధ్యాయుల దినో త్సవం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో పాఠశా ల ఎస్ఓ ఉమాదేవి మాట్లా డుతూ ఉపాధ్యాయ వత్తి ఎంతో పవిత్రమైన దని,పాఠశాలల్లో విద్యార్థులకు చక్కని విద్యా బుద్ధులు నేర్పడం తమకు దేవుడిచ్చిన వరంగా భావిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు, ఉపన్యాసాలు, పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఉపాధ్యాయులు

విజన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

యాడికి,

సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయం తిని పురస్కరించుకుని యాడికి మండల కేంద్రంలోని విజన్ విద్యా సంస్థలో శుక్రవారం ఉపా ధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తదుపరి విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ ఆయన జీవిత చరిత్రను వివరిస్తూ ఆయన రాష్ట్రపతి స్థానంలో కంటే ఉపాధ్యాయ వృత్తిలో ఎక్కువ సంతృప్తి లభిస్తుందని తెలిపారని, ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో వున్నవారికి నాంది పలికే ఏకైక వృత్తి అని, ఏ వృత్తిలో ఉన్నవారికైనా ఖచ్చితంగా గురువు వుంటారని, మనకు మొదటి గురువు అమ్మ అని తల్లి ఒడిలోనే మొదటి విద్యాభ్యాసం జరుగుతుందని, తరువాత గురువు నాన్న అని,ఆయన జీవిత విషయాలను, గమ్యాలను ఏర్పరుస్తారని తదుపరి గురువు ఉపాధ్యాయుడని, విద్యార్థుల భవిష్యత్తు కొరకు అనునిత్యం నేర్చుకుంటూ, నేర్పిస్తూ వారి బంగారు భవితకు బాటలు వేస్తారని విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

యాడికి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఈద్ మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకుని మండ లంలోని రాయలచెరువులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబి రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఉచిత డైయాబెటీస్ క్యాంప్ నిర్వఎ ంచి హాజరైన వారికి పరీక్ష లు నిర్వహించారు. ఇందులో 60 మంది పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు నబిరసూల్, చిన్నపెద్దన్న, బాలవెంకటేష్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మినారాయణశెట్టి, సెక్రటరీ రామనాథ్, , ట్రెజరర్ అల్లాబకాష్, రవిప్రసాద్, సత్యనారాయణ, ఇస్మాయిల్, ప్రసాద్, రవికుమార్‌రెడ్డి, సూర్యనారాయణ, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

దూదేకుల సేవా సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

త

సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

సమావేశంకు హాజరైన నాయకులు కార్యకర్తలు

మడకశిర టౌన్,
సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు,నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి కార్య కర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండవ ంల తిప్పేస్వామి మాట్లాడుతూ :అనంతపురంలో ఈనెల 10 తేదీన జరుగు సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయా లన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం రెండు సమాంతరంగా నడిపిస్తున్న ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు,అని కొనియాడారు. కూటమి నేతలు వస్తున్న నేపథ్యంలో మన మందరం కలిసి బహిరంగ సభను విజయవంతం చేయాలి కార్యక ర్తలకు సూచించారు. ఎన్నికల ముందర ఇచ్చిన సూపర్ సిక్స్, మెగా డీఎస్సీ, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ, ఉచిత బస్సు ప్రయా ణం, 4 వేల పెన్షన్, అన్న క్యాంటీన్ వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అంతేకా కుండా మడకశిరకు మరొక భారీ పరిశ్రమ 1,200 కోట్లతో పెట్టాలని నిన్న క్యాబినెట్లో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ప్రత్యక్షంగా 800 ఉద్యోగాలు పరోక్షంగా దాదాపు 2,000 ఉద్యోగాలు ఈ పరిశ్రమ ద్వారా రాబోతున్నాయన్నారు. డిఫెన్స్ ఫ్యాక్టరీ టెలికంకు సంబం ధించిన ఈ పరిశ్రమ, సోలార్ ప్రాజెక్టు ఆగలి మండలం గాయత్రి కాలనీలో పరిశ్రమలు మడకశిర కు తలమానికంగా నిలు స్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హంద్రీనీవా నీరు అక్టోబర్ మొదటి వారంలో మడకశిరకు వస్తాయ న్నారు. ఇక్కడ వలసలు నివారించాలనే ఉద్దేశం, జీవన విధానం మెరుగు పడాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి తీసుకున్న ప్రత్యేక శ్రద్ధకు ఈ సందర్భంగా ఎమ్మె ల్యే, మాజీ ఎమ్మెల్సీలు కృతజ్ఞతలు తెలియజేశారు హంద్రీనీవా కాలువలో కంపచెట్లు తొలగింపు పనులు జరుగుతున్నాయన్నారు. ముఖ్య మంత్రిని ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ కలిసినప్పుడు వారు ఒక్కటే హామీ ఇవ్వ డం జరిగింది, మడకశిర నుంచి అమరాపురం వరకు హంద్రీనీవా కాలు వల ద్వారా చెరువులకు నీరు ఇచ్చిన తర్వాతనే హిందూ పురం, పెనుకొం డకు ఇవ్వాలని నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మ ల రామానాయుడుకి సూచించడం జరిగిందని అన్నారు. మడకశిర నియో జకవర్గం పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో హంద్రీనీ జలాలు అన్ని చెరు వుకు ఇవ్వాలన్న సంకల్పంతో ఉన్నారన్నారు కావున నియోజకవర్గానికి భారీ స్థాయిలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమంలో అందిస్తున్న నేత చంద్రబాబు జయప్రదం చేయాలని వారు కర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పరిశీలకులుగా వచ్చిన కడప డిసిసి చైర్మన్ జై ప్రకాష్ , రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ,ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ ఛైర్మన్ నరసింహ రాజు,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్, జడ్పిటిసి సభ్యులు,అన్ని మండల కన్వీనర్ లో, సింగల్ విండో అధ్యక్షులు కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు .పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఈ నెల 10న ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో సూపర్సిక్స్ పథకాలు సూపర్హిట్ అయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరవుతున్నారని సభను విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం కందికుంట నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగే మహా సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోపాటు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర నాయకులు కూటమి పార్టీలకు చెందిన ఎమ్మెల్యే లందరూ హాజరవుతారన్నారు. దీనికి సన్నాహక సమావేశంగా పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్లో ఈ నెల 8న నియోజకవర్గ టిడిపి జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నామని, సమావేశానికి కూటమి నాయకులు కూడా హాజరవుతా రన్నారు.

పట్టణంలో హోటళ్లలో నాణ్యత పాటించాలి : పట్టణంలోని అన్ని హోటళ్లలో నాణ్యత పాటించాలని, అపరిశుభ్రత వాతావరణంలో ఆహారం వండినా, సరఫరా చేసినా చర్యలు తప్పవన్నారు. అధికారులు నిత్యం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తారని, హోటళ్లకు వచ్చే ప్రజలకు రుచి, సుచితో కూడిన శుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. నిబంధనలను పాటించని హోటళ్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

అలా గే టీ కొట్టుల్లో పెద్ద ఎత్తున గంజాయి విక్రయంతోపాటు సేవిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలను నివారించాల్సిన బాధ్యత టీ కొట్ల యజమానులపై ఉందన్నారు. యువత పెడదోవ పడుతున్న పరిస్థితుల్లో టీ కొట్టు యజమానులు అసాం ఘీక కార్యక లాపాలు నివారిం చాలని ప్రోత్స హిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించమని హెచ్చరించారు. నిత్యం పోలీసులు కూడా నిఘా ఉంచు తారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు కూడా తీసుకోవడం జరుగు తుందన్నారు.

వేమన పాఠశాల మైదానాన్ని కాపాడుకుందాం : పట్టణంలోని ప్రభుత్వ వేమ న పాఠశాలకు చెందిన మైదానాన్ని కొందరు వాస్తవాలు దాచి న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఆర్డర్లు తెచ్చుకుని ఆక్రమించుకోవాలని చూస్తున్నా రని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. 1965 లోనే భూ సేకరణ చట్టం ద్వారా పాఠశాలకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని, ఇది ముమ్మాటికి పాఠశాల ఆస్తి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. న్యాయ స్థానాలను ఆశ్రయించి ఆర్డర్ తీసుకొచ్చిన విషయాన్ని ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తసీఉకెళ్లా మని, గత వైసిపి హయాంలో కొంత మంది రెవెన్యూ సిబ్బందితో లాలూచిపడి తప్పుడు రికార్డులు సృష్టించి న్యాయస్థానాన్ని తప్పుడు నివేదికలు ఇచ్చారన్నారు. ఇలాంటి అవాస్తవ నివేదికలను ఆధారాలతో బహిరంగ పరుస్తామని, ఎలాంటి పరిస్థితుల్లో పాఠశాల మైదానాన్ని అక్రమార్కుల చేతుల్లోకి పోనివ్వమని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, తనకల్లు, కదిరి మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

సమాజానికి మార్గదర్శకులు గురువులే

సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజలు - గురువు లేనిదే ఎవరు గొప్పవారు కాలేరు

కళ్యాణదుర్గంలో ఉపాధ్యాయ భవన్ నిర్మిస్తాం ఎమ్మెల్యే అమిలినేని

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

: గురుపూజోత్సవానికి హాజరైన ఉపాధ్యాయులు

కళ్యాణదుర్గం,
సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడిగా పనిచేసి భారత దేశ రాష్ట్రపతిగా అత్యున్నత పదవి అలంకరించి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని, బహుముఖ ప్రజ్ఞ పాటవాలతో దేశాన్ని నడిపించాలని ఆయన జన్మదినాన్ని గురుపూజోత్స వంగా జరుపుకోవడం గురువుల గొప్ప తనాని కి నిదర్శనమని కళ్యాణ దుర్గం ఎమె ల్యే సురేంద్రబాబు పేర్కొ న్నారు. శుక్రవారం ప్రజా వేదికగా నియోజకవర్గంలోని ఉపాధ్యాయు లందరినీ ఆహ్వానించి పెద్ద ఎత్తున గురుపూ జోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞాన జ్యోతిని వెలిగించి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గురువే దైవంగా భావి ంచే మన దేశంలో గురువులు సంతోషంగా ఉన్నప్పుడే విద్యార్థులకు మంచి బోధన అందించి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయగలుగుతారని అన్నారు. గడిచిన ఐదేళ్లలో గురువులకు కనీసం గౌరవం కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టి, మానసికంగా క్షోభకు గురి చేశారని, సమయానికి వేతనాలు ఇవ్వకుండా, పీఆర్సీ అంటూ చర్చలకు పిలిచి వారిని నిలువునా మోసం చేశారన్నారు. దీంతో ఉపాధ్యాయ సంఘాలు విజయవాడ ధర్నాకు పిలుపు నిస్తే పోలీసుల వలయాన్ని చేదించుకొని అన్నారు. కూట మి ప్రభుత్వ దృష్టి లో ఉపాధ్యాయుల సమస్యలు పరిశీలనలో ఉన్నాయని, తప్పకుండా ప్రభు త్వం న్యాయబద్ధంగా అందాల్సిన పీఆర్సీ, డీఏలు అందించే ందుకు కృషి సాగుతుందన్నారు. ఉపాధ్యాయులపై భారం పడకుండా 16 వేలకు పైగా ఉపాధ్యాయులను అందించబోతు న్నామని, నారా లోకేష్ గురువుల పట్ల నమ్మకం న్యాయం జరుగుతుంద న్నారు. బీటీపీ ప్రాజెక్ట్ పై ఆయన మాట్లాడుతూ నిద్రపోయినా, ఉదయం లేచినా అదే గుర్తుకు వస్తుందన్నారు. 2018 నుంచి నేటికీ 7ఏళ్ళు పూర్తయిందని, నాటికి నేటికీ రేటు వ్యత్యాసం ఉన్నా, ప్రభుత్వంపై భారం పడకూడదని పాత రేటు మేరకే పనులు చేస్తా మని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్ళితే ఆయన ప్రశంసించారని అన్నారు. ఇప్పటికే కాలువ నిర్మాణపు పనులను ప్రారంభి ంచామని, రాష్ట్ర ముఖ్యమంత్రిపై తనకు అపారమైన నమ్మకం ఉందని, ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే సకాలంలోనే పూర్తి చేస్తామన్నారు.కాగా చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని, రోడ్లు సరిగా లేకపోవడంతో బస్సులు నడపలేమని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారన్నారు. అందుకే నియోజకవర్గ వ్యాప్తంగా మూడు వేల కిలోమీటర్ల రహదారులు నిర్మాణానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి రోడ్డు నిర్మాణాలకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులకు శాలువులతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేసి, జ్ఞాపికలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మైపి రమేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయ లక్ష్మీదేవి, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

- తగిన మోతాదులో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్

రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

శింగనమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, తగిన మోతాదులో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ సూచించారు. ఆయన శుక్రవారం మండల పరిధిలోని నాయనపల్లి క్రాస్‌లో ఉన్న శ్రీ లక్ష్మినరసింహ ఆగ్రో ఏజెన్సీ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా స్టాక్ ఓపెనింగ్ బ్యాలెన్స్, అమ్మిన స్టాక్ తదితర అంశాలను నిషితంగా పరిశీలించి యూరియా లభ్య తపై, వాడకంపై స్థానిక రైతులతో మాట్లాడి పలు సూచనలు అందజేశారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి మార్క్‌ఫెడ్, సిఎస్‌డిటి ఏఎస్ఐ తదితర అధికారులు షాపులో జాయింట్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా షాపుకు ఎన్ని బ్యాగుల యూరియా వచ్చింది, ఎన్ని బ్యాగులు అమ్మారు, షాపులో ఏరకం పురుగుల మందులు, ఎరువులు ఉన్నాయి, యూరియా ధర ఎంత, ఎన్ని బ్యాగులు ఈ ఏడాది అమ్మారు, ఎన్నేళ్ల నుంచి యూరియా అమ్ముతు న్నారు, రైతులు వచ్చి యూరియా అడుగుతున్నారా అని షాపు యజా మనులను అడిగారు, రైతు సేవా కేంద్రంలో యూరియా ఉందా అని అడిగి షాపు తదితర వివరాలను షాపు యజమాని ఓబులు నాయుడుతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకుని షాపును తనిఖీ చేశారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.. పొలాలలో ఏ పంటలు పెట్టారు, యూ రియా పరిస్థితి ఎలా ఉంది, రైతులు ఎక్కువ యూరియా కావాలని అడిగితే ఏం చేస్తారు, తదితర వివరాలను ఆరాతీశారు. ఇక్కడ ఎటువంటి లోటుపాటు దోషాలు కనిపించ లేదన్నారు. ఇతర ఎరువులకు సంబంధించి ఎ క్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటూ మన్నారు. రైతులు ఎవరూ మోతాదుకు మించి యూరియాను వాడరాదన్నారు. రైతులు ఎవరైనా యూరియా అడిగినా పంటకు సరిపడా మాత్రమే తీసుకో వాలని తెలియజేయాలన్నారు. జిల్లాను అగ్రికల్చర్, పోలీస్, సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులకు జాయింట్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి యాదృచ్ఛికంగా కొన్ని షాపులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో సెప్టెంబర్ నెలకు సంబంధించి 6,900 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే, ఇప్పటికే 2,950 మెట్రిక్ టన్నుల యూరియా అందుబా టులో ఉందని, మొన్న కూడా 600 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందన్నారు. తనతోపాటు జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, గ్రామ స్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యటన చేస్తూ క్షేత్రస్థాయి లో పరిస్థితిని తెలుసుకుని ఎక్కడా కూడా యూరియా గురించి ఆందోళన వద్దని అందరికీ సమాచారం తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపిపిడి రఘునాథరెడ్డి, మార్క్‌ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, శింగనమల తహశీల్దారు శేషారెడ్డి, ఏఓ అన్వేష్‌కుమార్, సిఎస్‌డిటి చంద్రకళ, ఎఎస్ఐ చితంబరయ్య తదితరులు పాల్గొన్నారు.

10 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం దారుణం..!

-పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్ర జరుగుతోంది -ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం మెడికల్ సీట్లు కోల్పోతుంది -ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

వై.శివ రామి రెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలని తీసుకున్న నిర్ణయం సరైంది కాదని ఈ నిర్ణయంతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయాలన్న కుట్ర జరుగుతోందని ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రానికి మెడికల్ సీట్లు రాకుండా కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, పెత్తందారులకు లబ్ది చేకూర్చే లా విధానాలను తీసుకొస్తోందన్నారు.

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి రాష్ట్రం లో 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టగా వైఎస్సార్‌సీపీ హయాంలోనే విజయనగరం, ఏలూరు, రాజమహేంద్రవరం, మచిలీపట్నం, నంద్యాల కళాశాలలను ప్రారంభించి 750 ఎంబీబీఎస్ సీట్లను అందుబా టులోకి తెచ్చారన్నారు. వాస్తవానికి గత విద్యా సంవత్సరమే పులివెందుల, మార్కాపురం, మదనపల్లె, ఆదోని మెడికల్ కాలేజీలు ప్రారంభం కావాల్సి ఉండగా ప్రైవేటుకు కట్టబెట్టడం కోసం కుట్ర పూరితంగా పులివెందులకు మంజూరైన అనుమతులను కూటమి ప్రభుత్వం రద్దు చేయించిందన్నారు. గత ఏడాది నిలిచిన 4 కళాశాలకు అనుమతులు ఈసారి వస్తాయని ఒక్కోచోట 150 చొప్పున ఎంబీబీఎస్ సీట్లు సమకూరుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశించారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, పేదల ఆరోగ్యంతో ఏమై పోతే మాకేంటన్నట్టుగా పీపీపీ విధానంపై ముందుకే వెళ్లాలని నిర్ణయించిన ప్రభుత్వం కళాశాలలకు అనుమతుల దరఖాస్తు సమర్పి ంచలేదన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం 2025 -26 విద్యా సంవత్సరంలో పిడుగు రాళ్ల, బాటప్ల, పార్వతీపురం, నర్సీ పట్నం, పెనుకొండ, పాల కొల్లు, అమలా పురం కళాశాల లను ప్రారంభమై వీటి ద్వారా 1,050 సీట్లు సమకూర్చాల్సి ఉందన్నారు. అయితే వైద్య కళాశాలల నిర్మాణాలన్నిం టినీ గద్దెనెక్కిన రోజు నుంచే చంద్రబాబు నిలిపివే యించారని వాపోయారు. గత ఏడాది ప్రారంభానికి నోచుకోని 4 కళాశాలలతోపాటు ఈ ఏడాది ప్రారంభించాల్సిన 7 కళాశాలల్లో ఏఒక్క కళాశాలకు అనుమతుల కోసం ఎన్ఎంసీకు దరఖాస్తు చేయలేదని మెత్తంగా రెండేళ్లలో 2,450 ఎంబీబీఎస్ సీట్లను ప్రభుత్వ వైఖరివల్ల విద్యా ర్థులు కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను కూడా పీపీపీ పేరుతో ప్రైవేటు అప్పగించబోతున్నారన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలన్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే ప్రజల పక్షాన వైఎస్సార్‌సీపీ ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి విమర్శించారు.

చీనీ తోటను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

ఎండిన చీనీ మొక్కలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్

హార్టికల్చర్ అధికారులతో వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

శింగనమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.జలాలపురం గ్రామం పరిధిలో రైతు ఎన్.సుబ్బరాయుడు పొలంలో చీనీ పంటను జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చీనీ పంటల విత్తనాలను ఎక్కడ క ఒన్నారు. ఎన్ని ఎకరాల్లో పంట లు సాగు చేశారు తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. పంటకు వేరుకుళ్లు తెగులు సోకగా పంట వెరైటీకి జబ్బును తట్టుకునే శక్తి తక్కువగా ఉందని, ఇలాంటి వెరైటీ రకాన్ని కొనరాదని రైతులకు తెలియజేయాలని జిల్లా వ్యాప్తంగా రైతులకు ఈ విషయం తెలిసేలా ప్రచారం చేయాలని ఉద్యాన శాఖ డిడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏ రకమైన అంతర పంటలు సాగు చేయవచ్చన్నది రైతులకు తెలపాల న్నారు. చీనీ పంటకు జబ్బు వస్తే ఏం చేయాలి, ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయాలన్నారు. గ్రామస్థా యిలో అధికారులు యాక్టివ్‌గా క్షేత్రస్థాయిలో తిరిగి రైతులతో మాట్లాడి, తగిన సలహాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఏడిహెచ్ దేవానంద్, మండల ఉద్యాన అధికారి శైలజా, గ్రామ ఉద్యాన సిబ్బంది నేత్ర, పవన్‌కుమార్, రమేష్, చీనీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం..!

- ఈనెల 9న ఆర్డీవో ఆఫీస్‌లవద్ద ఆందోళను జయప్రదం చేయండి - యురియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు - మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించాలని పార్టీ పిలుపు మేరకు ఈనెల 9వ తేదీన జరిగే ఆర్డీవో కార్యాలయాలవద్ద ఆందోళన కార్యక్రమంలో రైతులు, పార్టీ శ్రేణులు పెద్దఎ త్తున పాల్గొనాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు గుంతకల్లు ఆర్డీవో కార్యాల యంవద్ద జరిగే ఆందోళనలో పాల్గొనాలన్నారు. రైతుల కు పంటల సీజన్‌లో యూరియాతోపాటు ఇతరత్రా ఎరువులను అందిం చాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందన్నారు. యూరియా కొరతతో నీటి వసతి కల్గిన ప్రాంతాల్లో రైతుల ఇబ్బందులు వర్ణణాతీతంగా మారాయన్నారు. కొన్ని చోట్ల యూరియా కావాలంటే ఇతరత్రా పురుగుల మందులను కొనాలని దుకాణదారులు షరతులు పెడుతున్నారనా న్నారు. సీయం చంద్రబాబు రైతు సమస్యలను రాజకీయం చేస్తున్నారని యూరియా కావాలని ఎవరైనా ఆందోళన చేస్తే చర్యలు తీసుకుంటామని బెదిరిస్తున్నారని ఆయన బెదిరిం పులకు భయపడేవారెవరూ లేరన్నారు. హంద్రీనీవా కాలువ క్రింద 6.5 లక్షల ఎకరాలకు సాగునీరు అం దాల్సి ఉండగా కూటమి ప్రభు త్వం ఎన్ని ఎకరా లకు నీటిని అందిస్తోందో చెప్పాల న్నారు. కుప్పంకు నీటిని తీసుకె ళ్ల డాన్ని ఏదో ఘనకార్యం అన్న ట్లు ప్రచారం చేసుకొంటున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీకు నిర్భందాలు కొత్తేమీ కాదని ప్రజా సమస్యలపై ఎట్టిప రిస్థితుల్లోనూ రాజీపడమన్నారు. కూటమి ప్రభుత్వ ంలో రైతులకు బీమా, పంటనష్టం అందని పరిస్థితులు నెలకొన్నాయని వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వంలో వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఏ సీజన్‌లో పంటలకు నష్టం జరిగితే అదే సీజన్‌లోనే పంటనష్టం అందించి ఆదుకున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మోపిడి సర్పంచ్ సిద్దప్ప, సిద్దారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నాగప్ప, ఎంపీపీ ఎం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, రాయంపల్లి ఎర్రి స్వామిరెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న, సి.పి.వీరన్న, దేవేంద్ర, ఎం.బసవరాజు, కె.గోవిందు, వడ్డే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సోషలిజంతోనే సంపూర్ణ ప్రజా స్వాతంత్రం

- రాజ్యాంగం లౌకికతత్వ పరిరక్షణ ఎర్రజెండా లక్ష్యం

- సీతారాం ఏచూరి వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.రాంభూపాల్

సీతారాం ఏచూరి వర్ధంతి సభలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

సమాజంలో దోపిడీ, వివక్ష, పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యవస్థ రూపుమాపి సమానత్వం ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డను అందించేలా సోషలిజం దేశాన్ని స్థాపించుకున్నప్పుడే ప్రజలకు సంపూర్ణమైన స్వాతంత్రం వచ్చినట్లు అవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్ పేర్కొన్నారు. సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం